పోలింగ్ అధికారులకు శిక్షణ పూర్తి

● వేగంగా ఎన్నికల పనులు ● నియోజకవర్గానికి రానున్న ఈవీఎంలు

ఖైరతాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల పనులను అధికారులు చకచకా పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే సెక్టార్ అధికారులకు, ప్రెసైడింగ్ అధికారులకు శిక్షణలు పూర్తి చేయగా గురువారం చింతలబస్తీ డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రాల్లో పనిచేసే ఇతర ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వచ్చే ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మొత్తం 800 మంది ఇతర పోలింగ్ అధికారులు ఉండగా వారందరికీ ఒకేరోజులో శిక్షణను మాస్టర్ ట్రైనర్లతో పాటు సర్కిల్ 18 ఉపకమిషనర్ ప్రశాంతి ఇచ్చారు.

ఈవీఎంల రాండమైజేషన్ పూర్తి

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో వినియోగించే ఈవీఎం యంత్రాలను ఇప్పటికే కేటాయించగా వాటి రాండమైజేషన్ చాదర్ ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లో పూర్తయింది. ఈ ఈవీఎంలను అక్కడి నుంచి కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియానికి తరలించనున్నారు. అవి రాగానే భద్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎన్నికల ముందు రోజు ఈవీఎంలను అధికారులకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఒకటి రెండు రోజుల్లో ఈవీఎం యంత్రాలు కేవీఆర్ స్టేడియానికి రానున్నాయి.

ఉద్యోగులకు పోస్టల్ బ్యాలట్‌ల పంపిణీ

ఎన్నికల విధుల్లో పాల్గొననున్న ఉద్యోగులు ఓటు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ల పంపిణీని ప్రారంభించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో దాదాపు 2వేల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనున్నారు. దీనికి సంబంధించిన ఫారాలను ఉద్యోగులకు అందించనున్నారు.

వృద్ధులు, వికలాంగులకు ఇంటి నుంచే ఓటు

85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని పరిస్థితిలో ఉన్న వికలాంగులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు వారికి ఫారాలను ఇళ్ల వద్దకు చేర్చుతున్నారు. గురువారం నుంచి ఈ ఫారాల పంపిణీ ప్రారంభించారు. కాగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 2,772 మంది ఉండగా వికలాంగులు 1,567 మంది ఉన్నారు. వారున్న నివాసాలకు వెళ్లి ఓటు వేయలేని పరిస్థితిలో ఉన్న వారి కోరిక మేరకు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవసరమైన ఫారాలను అందజేసి నిర్దీత గడువులోగా వాటిని సమర్పించేలా అవగాహన కల్పిస్తున్నారు.

ఫోర్జరీ సంతకాలతో మోసం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ సంతకాలతో జాయింట్ అకౌంట్‌లో ఉన్న డబ్బును పార్టనర్ కాజేశాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మధురానగర్ ప్రాంతంలో నివసించే సిద్ధిరామ్ రాచేశ్వర్ వ్యాపారం చేస్తుంటాడు. 2018 సంవత్సరంలో శంకాబత్తుల నాగ కిశోర్‌కుమార్ అనే మరో వ్యక్తితో కలిసి మధురానగర్‌లో చంద్రస్టూడియో ఏర్పాటు చేసి రిజిస్టర్ చేయడంతో పాటు జాయింట్ అకౌంట్ తెరిచారు. ఈ స్టూడియలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు నిర్వహించేవారు. 2021 ఫిబ్రవరి నెల నుంచి వీరి సంస్థ పేరుతో జెమినీ టీవీలో చదరంగం సీరియల్ టెలీకాస్ట్ జరిగింది. 2022లో సన్‌నెట్ వర్క్ వారు తమ సీరియల్‌ను నిలిపివేశారు. అయితే సిద్ధిరామ్ రాచేశ్వర్‌కు బ్లడ్ కేన్సర్ కారణంగా బెడ్ రెస్ట్‌లో ఉన్నాడు. ఆ సమయంలో అతడి పార్టనర్ నాగకిశోర్‌కుమార్ అన్ని వ్యవహారాలు చూసుకునేవాడు. ఆ సమయంలో వారికి నష్టాలు వచ్చాయి. కిశోర్‌కుమార్ కొంత నగదు వాడుకుని ఇంకా రావాల్సిన రూ. 8.5లక్షలు, టీడీఎస్ కింద వచ్చే రూ.10.5లక్షలు నీవే తీసుకోమని చెప్పాడు. అయితే 14-12-2022లో జెమినీ వారు రూ. 85 లక్షలు డిపాజిట్ చేశారు. నాగ కిశోర్‌కుమార్ ఫోర్జరీ సంతకం చేసి పులి అవినాష్ అనే వ్యక్తికి రూ. 5.3 లక్షలకు చెక్కు ఇచ్చాడు. మళ్లీ మరో ఫోర్జరీ సంతకంతో అబోతుల వంశీకృష్ణ అనే వ్యక్తి రూ. 3 లక్షల చెక్కు ఇచ్చాడు. ఈ విషయం తెలిసిన రాచేశ్వర్ ప్రశ్నించగా తాను అన్నీ సెటిల్ చేస్తానని చెప్పాడు. రాచేశ్వర్ ఆరోగ్యం బాగాలేక మళ్లీ ఆస్పత్రిలో చేరాడు. తరువాత టీడీఎస్ డబ్బు రూ.10.5లక్షలు రాగానే మళ్లీ ఫోర్జరీ సంతకంతో ఎండీ ఇర్ఫాన్ అనే వ్యక్తికి చెక్కు ఇచ్చి.. డబ్బు అంతా వివిధ అకౌంట్‌లకు మళ్లించాడు. దీంతో రాచేశ్వర్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పక్షవాతానికి వైద్యం చేస్తామని..

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పక్షవాతానికి ఉచితంగా వైద్యం చేస్తామని నమ్మించి నగదు తీసుకుని మోసం చేశాడు. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మధురానగర్‌లో నివాసముండే మహ్మద్ మెహబూబ్ అలీ తవక్కల్‌నగర్ ఆగ్రాస్వీట్స్ షాపు వద్ద టీ సాపులో పని చేస్తుంటాడు. గత నెల 16వ తేదీ ఉదయం జావీద్, శ్రీనాథ్ అనే ఇద్దరు వ్యక్తులు తన షాపు వద్దకు వచ్చి పక్షవాతానికి ఉచితంగా వైద్యం చేస్తామని, నీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే చెప్పమని అన్నారు. తన తల్లి రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో ఇబ్బంది పడుతుందని అలీ చెప్పాడు. దీంతో మధురానగర్‌లోని అతడి ఇంటికి వచ్చి అతడి తల్లిని చూసి తప్పకుండా తగ్గిపోతుంది. రెండు నెలలు మందులు వాడితే పూర్తిగా కోలుకుంటుందని కొన్ని మందులు, ఆయిల్ ఇచ్చి మందుల కోసం రూ. 22 వేలు అడిగి తీసుకున్నారు. చింతల్‌లో షాపు ఉందని, ఆషాపులో మరికొన్ని మందులు తీసుకుని ఈ మందులతో కలిపి వాడాలని చింతల్‌లోని ఓషాపు వ్యక్తికి మరో రూ.21వేలు ఇప్పించి మందులు ఇచ్చారు. అవి వాడినా ఫలితం లేకపోవడంతో అలీ జవిద్‌కు ఫోన్ చేసి అడగగా వేరే మందులు కొని వాడాలని చెప్పాడు. వీరు మోసం చేస్తున్నారని అర్థమైన అలీ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లోన్ ఇప్పిస్తానని..

ఖైరతాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): బ్యాంకు నుంచి లోన్ ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన విషయమై ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... ఖైరతాబాద్ నివాసి అశోక్ రోహిత్ కుమార్ ప్రైవేట్ ఉద్యోగి. ఇతడికి ఫోన్ ద్వారా బ్యాంకు రుణాలిప్పిస్తామంటూ మెసేజ్‌లు పెడుతూ చందన్‌కుమార్ అనే వ్యక్తి మార్చి 26న ఫోన్ చేశాడు. అశోక్‌కు ప్రస్తుతం ఉన్న బ్యాంకు రుణం రూ. 1,75,000 చెల్లిస్తే వెంటనే మరో కొత్త లోన్ ఇప్పిస్తామని నమ్మబలకడంతో అంత డబ్బు తన వద్ద లేదని, చెప్పగా రూ.70 వేలకు ఒప్పందం కుదరడంతో ఆ డబ్బును తన ఫోన్ పే చేయమనడంతో అశోక్ చేసేశాడు. కట్టిన డబ్బుకు రశీదు ఇవ్వమనడంతో స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన అశోక్ పోలీసులను సంప్రదించాడు. వారి సూచన మేరకు వెంటనే 1930కి ఫోన్ చేసి సైబర్ క్రైం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఫోన్‌పే ద్వారా వెళ్లన డబ్బులో డ్రా చేయగా మిగిలిన రూ. 50వేలను ఫ్రీజ్ చేశారు. మోసం చేసిన వ్యక్తి ఫోన్ నెంబరు ద్వారా నిందితుడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అగ్గిపెట్టె ఉందా అని అడిగి సెల్‌ఫోన్ స్నాచింగ్

పంజాగుట్ట, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): క్యాబ్‌లో కూర్చున్న డ్రైవర్ వద్దకు ఓ ఆగంతకుడు వచ్చి, అగ్గిపెట్టె ఉందా అని అడిగి క్యాబ్ డ్రైవర్ చేతిలో నుంచి సెల్‌ఫోన్ లాక్కెళ్లాడు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున అమీర్‌పేటలో జరిగింది. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లాపూర్ గోకుల్ నగర్‌కు చెందిన ఎస్.సాయికుమార్ అమీర్‌పేటలోని కేఎల్ఎం మాల్ వద్ద తెల్లవారుజామున క్యాబ్‌లో కూర్చున్నాడు. అదే సమయంలో ఓ ఆగంతకుడు వచ్చి అగ్గిపెట్టె ఉందాని అడిగాడు. అతను సమాధానం చెప్పే లోపు సాయికుమార్ చేతిలో నుంచి ఫోన్ లాక్కుని పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

సిగరెట్‌కు డబ్బులు ఇవ్వలేదని వృద్ధుడిపై దాడి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సిగరెట్‌కు డబ్బులు ఇవ్వలేదని ఓ యువకుడు వృద్ధుడిపై దాడి చేశాడు. యూసుఫ్‌గూడ లక్ష్మీనర్సింహ నగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి డి.బాల్‌రాజ్ ఈనెల 3వ తేదీ 11.30గంటల సమయంలో ఈఎస్‌టీ ఆస్పత్రికి వెళ్లి చెకప్ చేయించుకుని తిరిగి వస్తూ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో యూసుఫ్‌గూడ బస్టాప్‌లో దిగాడు. దాహంగా ఉండడంతో అక్కడ కొద్ది సేపు సేద తీరేందుకు కూర్చున్నాడు. ఆ సమయంలో ఓ యువకుడు అక్కడికి వచ్చి సిగరెట్ అడుగగా తనవద్ద లేదని చెప్పాడు. తర్వాత ఆ యువకుడు డబ్బులు అడిగాడు డబ్బులు కూడా లేవని చెప్పడంతో వృద్ధుడి జేబులో డబ్బులు తీసుకనే ప్రయత్నం చేశాడు. ఆపే ప్రయత్నం చేసిన వృద్ధుడి ముఖంపై పిడిగుద్దులు గుద్దాడు. దీంతో రక్తస్రావం అయిన వృద్ధుడు పడిపోయాడు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఒంటరిగా ఉన్న వ్యక్తిపై..

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా ఉన్న వ్యక్తిపై దాడి చేసి అతడి వద్ద ఉన్న ఏటీఎం కార్డు తీసుకుపోయాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఎల్లారెడ్డిగూడ జయప్రకాస్‌నగర్‌కు చెందిన కసుకుర్తి సాగర్‌బాబు వ్యాపారి. ఈ నెల 3వ తేదీ అర్ధరాత్రి పని పూర్తి చేసుకుని ఇంటికి వస్తూ మూత్రం పోసేందుకు యూసుఫ్‌గూడ జానకమ్మతోట వద్ద ఆగాడు. ఆ సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి డబ్బులు అడిగాడు. అతడి గొంతు పట్టుకుని జేబులు వెతికాడు. జేబులో ఏటీఎం కార్డు ఉండడంతో తీసుకుని పాస్‌వర్డ్ చెప్పమని బెదిరించాడు. పాస్‌వర్డ్ చెప్పి తప్పించుకున్న సాగర్‌బాబు పోలీసులకు ఫోన్ చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

బంజారాహిల్స్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 3న ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కొత్త నైట్ రైడర్స్ జట్ల మధ్య ఐపీఎస్ మ్యాచ్ జరిగింది. ఈమ్యాచ్‌కు సంబంధించి బెట్టింగ్ జరుగుతుందన్న సమాచారం మేరకు ఫిలింనగర్ పోలీసులు షేక్‌పేట వినాయకనగర్‌కు చెందిన రావుల్‌కోల జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. క్రికెట్ లైన్ గురు యాప్‌లో క్రికెట్ చూస్తూ ఆఫ్‌లైన్‌లో బెట్టింగ్ స్వీకరిస్తున్నట్టు తేలింది. జగదీష్‌పై ఫిలింనగర్ పోలీసులు గేమింగ్‌యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

నా కుటుంబానికి ప్రాణహాని ఉంది

● పోలీసులకు విశ్రాంత ఐఏఎస్ ఫిర్యాదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): తనకు, తన కుటుంబ సభ్యులు ప్రాణహాని ఉందని విశ్రాంత ఐఏఎస్ ఒకరు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీలో విశ్రాంత ఐఏఎస్ నవాబ్ సజ్జద్ అలీ ఖాన్ నివసిస్తున్నారు. ఆయన దివంగత నవాబ్ గాజీ జంగ్ బహదూర్ కుమార్తె జహాన్ పర్వరున్నీసా ఆస్తులకు లీగల్ హైర్‌గా ఉన్నారు. కాగా ఎర్రమంజిల్‌లో వారికి ఉన్న 3000ల చదరపు గజాల స్థలాన్ని గచ్చిబౌలిలోని ఎస్వీఎస్ హైట్స్‌లో నివసించే ఖాజిం అలీ హిమ్మతితో విక్రయ ఒప్పందం చేసుకొన్నాడు. మార్చి 2022లో ఈ స్థలాన్ని రూ. 6.6కోట్లకు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకొని, అందులో రూ. 2.23కోట్లు చెల్లించాడు. మిగిలిన డబ్బులు చెల్లించలేకపోవడంతో అగ్రిమెంట్ రద్దవ్వడమే కాకుండా, స్థలం రిజిస్ట్రేషన్ కాలేదు. తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలంటూ ఖాజిం అలీ హిమ్మతి పాతబస్తీలోని దూల్‌పేట ప్రాంతానికి చెందిన దాదాపు ఆరు నుంచి పది మంది మహిళలను ఇంట్లోకి తీసుకొచ్చి నానా హంగామా సృష్టించాడు. తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని, లేదంటే అంతు చూస్తామంటూ బెదిరింపులకు దిగారు. గత నెల 30న మరోసారి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన అతను నవాబ్ సజ్జద్ అలీఖాన్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించగా అతడి భార్య రజియా అడ్డుపడింది. హిమ్మతి ఆమెను నెట్టడంతో కింద పడిపోయింది. ఈ సంఘటనపై నవాబ్ సజ్జద్ అలీ తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయగా, జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

● డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి



అవార్డులు అందుకున్న విద్యార్థులతో డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి, సినీ గేయ రచయిత చంద్రబోస్

బంజారాహిల్స్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశలోనే దేశ భక్తి గురించి చిన్నారులకు చెప్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి అన్నారు. విద్యార్థుల అభిరుచి మేరకు ప్రోత్సహించడంతో పాటు లక్ష్య చేదన కోసం తగిన విధంగా ప్రోత్సహించాలని సూచించారు. శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో గురువారం సుచీరిండియా ఫౌండేషన్ సర్ జీవీ రామన్ యంగ్ జీనియస్ అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. 31వ జాతీయ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను సతీష్‌రెడ్డితో సినీ గేయ రచయిత చంద్రబోస్ అందజేశారు. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత్ అన్నిరంగాల్లో రాణి స్తూ ప్రపంచ దేశాలను ఆకర్షిస్తుందన్నారు. సైం టిస్టులు చేస్తు న్న ప్రయోగాలు దేశానికి మంచి పేరు తెచ్చి పెడుతున్నాయని తెలిపారు. ఇలాంటి వారి జీవిత చరిత్రలను పిల్లలకు చెప్పడం వల్ల వారిలో స్ఫూర్తి పెరుగుతుందన్నారు. చంద్రబోస్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను చూ స్తుంటే ముచ్చటేస్తుందన్నారు. చిన్న వయసులో అన్ని రంగాలపై ఆదిపత్యం తెచ్చుకుంటున్నారన్నారు. సుచీరిండియా ఫౌండేషన్ నిర్వాహకుడు లయన్ కిరణ్ మాట్లాడుతూ... మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో సైన్స్ టాలెం ట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

నిత్యాన్నదానం



అన్నదానం చేస్తున్న ఏఎస్‌జీఎంకే ట్రస్ట్ ప్రతినిధులు

సనత్‌నగర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆస్పత్రికి రోగులు వారితో పాటు సంరక్షకులు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. వీరు ఆకలి తీర్చుకోవడానికి ఆస్పత్రి దగ్గరలో ఎలాంటి హోటళ్లు కానీ టిఫిన్ సెంటర్లు లేవు. వారి ఆకలి కష్టాలను చూసి చలించిన ఏ.ఎస్.జీ.ఎం.కే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ ముజీబ్ ఖాన్ 8 నెలల నుంచి నిత్యం సాయంత్రం 7 గంటలకు ఈ.ఎస్.ఐ హాస్పిటల్‌లోని గౌసియా మసీద్ వద్ద సుమారు 500 మంది వృద్ధులు, వికలాంగులు, ఈ.ఎస్.ఐ ఆస్పత్రిలోని రోగుల సంరక్షకులకు, అనాథలకు అన్నదానం చేస్తున్నారు. పేద వాడికి కడుపు నిండా అన్నం పెట్టడమే ఏఎస్‌జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కాలిం మూసేబ్ తెలిపారు. ఈఎస్ఐ ఆస్పత్రిలోని రోగి సంరక్షకులు కానీ చుట్టుపక్కల నిరుపేదలు కానీ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ ముజీబ్ ఖాన్ తెలియజేశారు.

గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం



రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులతో రాష్ట్రీయ మానవ్ పార్టీ (ఆర్ఎంపీ) జాతీయ అధ్యక్షుడు యోగేష్ శెట్టి

పంజాగుట్ట, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడడమే కాకుండా నీతి, నిజాయితీతో పాలన అందిస్తామని రాష్ట్రీయ మానవ్ పార్టీ (ఆర్ఎంపీ) జాతీయ అధ్యక్షుడు ఎం.యోగేష్ శెట్టి అన్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కమిటీలు వేస్తున్నామన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ప్రకటించి, నియామక పత్రాలను ఆయన అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా సత్యానందన్ డేవిడ్ పాల్, ఉపాధ్యక్షురాలిగా కేవీ గీతా కుమారి, ప్రధాన కార్యదర్శిగా బెజవాడ రవి కుమార్, కార్యదర్శిగా కె.అనురాధ, కోశాధికారిగా కె.రమేష్‌ను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాజకీయాలు వ్యాపారమైన ప్రస్తుత తరుణంలో సేవా దృక్పథంతో పాలన అందించడమే లక్ష్యంగా తమ పార్టీని స్థాపించినట్టు ఆయన వెల్లడించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 130కి పైగా స్థానాల నుంచి పోటీ చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో అరుదైన చికిత్స

● 16 ఏళ్ల యువతికి మూడు వాల్వ్‌ల మార్పు



యువతితో డాక్టర్ నిసర్గ

రాయదుర్గం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స చేశారు వైద్యులు. మియాపూర్‌కు చెందిన మీనా (16) అనారోగ్యంతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు కిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆమెకు పరీక్షలు నిర్వహించి గుండెలోని మూడు ప్రధాన వాల్వ్‌లు మిట్రల్, ట్రైకస్పిడ్, అయోర్టిక్ వాల్వ్‌లలో లీకేజీ ఉందని గుర్తించారు. డాక్టర్ నిసర్గ బృందం 9 గంటలపాటు శ్రమించి మూడు వాల్వ్‌లను మార్చారు. శస్త్రచికిత్స చేసిన రెండో రోజు నుంచే ఆమె నడవడం మొదలు పెట్టింది.

ఉగాది వేడుకలకు సీఎంకు ఆహ్వానం

రాయదుర్గం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి హెచ్‌సీయూలో నిర్వహించే ఉగాది వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ వెంకట్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో విద్యార్థులు గురువారం కలిశారు. అనంతరం వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



సమావేశంలో వినోద్‌యాదవ్ తదితరులు

బీజేపీతోనే ఓబీసీల అభివృద్ధి

ఖైరతాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని, ఈ విషయమై ఓటర్లకు అవగాహన కల్పించాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వినోద్‌యాదవ్ అన్నారు. గురువారం ఖైరతాబాద్‌లో పలువురు బీసీ కులాల పెద్దలతో ఓబీసీ మోర్చా నాయకులు సమావేశమై ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలపాలని అభ్యర్థించారు. ఇందులో ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, ప్రతినిధులు బాణాల లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటస్వామి, బి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్ డివిజన్‌లో షేక్ మస్తాన్, మహ్మద్ ఇలియాస్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అజారుద్దీన్, నవీన్‌యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తదితరులు

- యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి)

రూ.71.61 లక్షలు కాజేశారు..

● 10 శాతం కమిషన్‌తో సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు
● నలుగురిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): కమిషన్‌లకు కక్కుర్తిపడి సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చుతున్న నలుగురు నిందితులను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలికి చెందిన పూజారి దామోదర్ అలియాస్ చరణ్, కొండాపూర్ మసీద్‌బండకు చెందిన బి శ్రీకాంత్, కొండాపూర్‌కు చెందిన అంకె శ్రీ చేతన్ అలియాస్ చేతన్, నున్న నరేంద్ర బాబులు 10 శాతం కమిషన్ తీసుకొని సైబర్ నేరగాళ్లు జింగ్, కశ్యప్‌లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చి సహకరిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు పార్ట్ టైం జాబ్, పెట్టుబడి పేరుతో మోసాలు చేసి, డబ్బులు వీరి ఖాతాల్లో జమ చేయించేవారు, జమ అయిన డబ్బులో 10శాతం తీసుకొని, మిగతా 90 శాతాన్ని వారు సూచించిన ఖాతాలకు వీరు పంపేవారు. తిరుమలగిరికి చెందిన వ్యక్తి ఆన్‌లైన్‌లో పార్ట్‌టైం జాబ్‌తో ఆదాయం అన్న ప్రకటన చూశాడు. నిర్వాహకులను సంప్రదించడంతో వారు ఆన్‌లైన్‌లో ఎయిర్ టికెట్‌లు కొనుగోలు చేస్తే కమిషన్‌ల రూపంలో ఎక్కువ ఆదాయం సంపాదించొచ్చని నమ్మించారు. దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా డౌన్‌లోడ్ చేయించారు. మూడు సార్లు టికెట్ కొనుగోలు చేస్తే, కమిషన్ జమ అవుతుందని చెప్పారు. కానీ రూ.71.61 లక్షలు వెచ్చించి పలు మార్లు టికెట్ కొనుగోలు చేసినా, కమిషన్ మొత్తాలు రాలేదు. అంతే కాకుండా యాప్‌లో విత్‌డ్రా ఆప్షన్ లేకుండా పోవడంతో డబ్బు తిరిగి తీసుకోలేకపోయాడు. పలుమార్లు సంప్రదించినా ఫలితం లేకపోవడంతో సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో దామోదర్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీ చేతన్, నరేంద్ర బాబుల ఖాతాల్లో జమ అయినట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్లు జింగ్, కశ్యప్‌లపై దేశవ్యాప్తంగా 34 కేసులున్నాయని, అందులో 4 కేసులు తెలంగాణలో నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అని చెబితే నమ్మొద్దని, కమిషన్లకు కక్కుర్తిపడి సైబర్ నేరగాళ్లకు ఖాతాలు సమకూర్చొద్దని పోలీసులు సూచించారు.

పాత బకాయిలు లేని వారికే ఎర్లీబర్డ్

ఖైరతాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను చెల్లింపులో 5శాతం ప్రత్యేక రాయితీతో ఏప్రిల్ నెలాఖరు వరకు ఉన్న ఎర్లీ బర్డ్ ఆఫర్ పాత బకాయిలు లేనివారికేనని అధికారులు తెలిపారు. ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను ఏప్రిల్ నెల 30వ తేదీలోపు ఆస్తిపన్ను చెల్లించే వారికి జీహెచ్ఎంసీ ప్రత్యేకంగా ఈఆఫర్‌లో 5శాతం ప్రత్యేక డిస్కౌంట్ అందిస్తోంది. సర్కిల్ 18లో గత సంవత్సరం ఎర్లీబర్డ్ పథకంలో రూ.80కోట్లు రాగా, ఈ సంవత్సరం రూ. 100కోట్లకు పైగా వసూలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్టు ఉపకమిషనర్ ప్రశాంతి తెలిపారు. పన్ను వసూళ్లలో లక్ష్యాలను సాధించిన అధికారులకు, సిబ్బందికి కమిషనర్ ప్రశంసా పత్రాలను అందించడంతో వారు రెట్టింపు ఉత్సాహంతో ఎర్లీబర్డ్ కలెక్షన్లకు ముందుకెళ్తున్నారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.52 వేల 5వందల విలువ చేసే మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. ఎన్నికల్లో భాగంగా పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ ప్రధాన రహదారిలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇంద్రజిత్‌శ్యామ్, పోచయ్యలు వాహనంపై రూ.52 వేల 500 విలువ చేసే 21 కేసుల బీర్లు, 4 మద్యం బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కె.వి జయవర్ధన్ తెలిపారు.

చేపలు పట్టేందుకు వెళ్లి మృత్యువాత



సందీప్ (ఫైల్)

అల్లాపూర్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి బాలుడు మృతి చెందాడు. 'శాంతి భూషణ్ బ్లెస్ట్ హోం సొసైటీ' బాలాజీనగర్‌కు చెందిన ముగ్గురు పిల్లలు ఐడీఎల్ కుమ్మరికుంటకు వెళ్లారు. సందీప్(13) చేపలు పడుతుండగా పట్టుతప్పి కుంటలో పడ్డాడు. మిగతావారు సందీప్‌ను కాపాడేందుకు ప్రయత్నించగా ఫలించలేదు. డీఆర్ఎఫ్ బృందం సహాయంతో సందీప్‌ను వెలికి తీసేందుకు ప్రయత్నిస్తునట్టు కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మృతదేహం లభించకపోవడంతో గాలింపు చర్యలు రేపు కూడా కొనసాగుతాని తెలిపారు.

ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి

జీడిమెట్ల, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఓ ఇంజనీరింగ్ పరిశ్రమలో విధినిర్వహణలో ఉన్న క్రేన్ ఆపరేటర్ కింద పడి తీవ్రగాయాలపాలై మృతి చెందాడు. వినాయకనగర్‌కు చెందిన జనార్ధన్ అనే వ్యక్తి(35) ఇంజనీరింగ్ పరిశ్రమలో క్రేన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. గురువారం కంపెనీలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎట్టకేలకు జేఎన్‌టీయూ కాలేజీ ఫస్టియర్ ఫలితాలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో బీటెక్ ఫస్టియర్ మొదటి సెమిస్టర్ ఫలితాలను అధికారులు ఎట్టకేలకు గురువారం రాత్రి విడుదల చేశారు. జనవరి చివరివారంలో సెమిస్టర్ పరీక్షలు నిర్వహించగా, ఫలితాలను వెల్లడించేందుకు అధికారులు రెండు నెలలకు పైగా సమయం తీసుకున్నారు. రిజల్ట్ ప్రాసెసింగ్ విభాగంలో సాంకేతిక సిబ్బంది అకస్మాత్తుగా మానేయడం, ఆ వ్యవస్థలో ఏర్పడిన లోపాలను సరిదిద్దడంలో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం ఫలితాల విడుదలలో జాప్యానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ఇంజనీరింగ్ కళాశాల వెబ్‌సైట్‌లో ఏర్పడిన నిర్వహణ లోపాల కారణంగా సెమిస్టర్ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు పడాల్సి వస్తోందని బీటెక్ థర్డ్‌ఇయర్ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సబ్జెక్టులను ఎంచుకున్నాకే పరీక్ష ఫీజు చెల్లించామని, ఫీజు చెల్లించిన విద్యార్థులను తాజాగా మరోమారు సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలని పరీక్షల విభాగం సిబ్బంది ఫోన్లు చేస్తుండడంతో గందరగోళంగా మారిందన్నారు.

ఎంబీఏ, ఎంసీఏ ఫలితాలు విడుదల

ఇదిలా ఉంటే.. జేఎన్‌టీయూ యూనివర్సిటీ అఫిలియేటెడ్ కళాశాలలకు సంబంధించి ఎంబీఏ, ఎంసీఏ 3,4 సెమిస్టర్ రెగ్యులర్/ సప్లిమెంటరీ ఫలితాలను పరీక్షల విభాగం అధికారులు గురువారం విడుదల చేశారు. ఎంసీఏ 5వ సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలతో పాటు బీటెక్ వన్‌టైమ్ చాన్స్ సప్లిమెంటరీ రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ ఫలితాలను వెల్లడించినట్లు ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ ప్రసన్న తెలిపారు.

సహారా ఆర్థిక దోపిడీని అరికట్టాలి

● సహారా ఇండియా బాధితుల సంఘం డిమాండ్



మాట్లాడుతున్న సహారా బాధితుల సంఘం ప్రతినిధి పూజిత

పంజాగుట్ట, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సహారా ఇండి యా పరివార్‌లో డిపాజిట్లు చేసిన డిపాజిటర్లకు చెల్లించాల్సి న డబ్బులు వెంటనే చెల్లించాలని, సంస్థ ఆర్థిక దోపిడీని అరికట్టి బాధితులకు న్యాయం చేయాలని సహారా ఇండియా బాధితుల సంఘం డిమాండ్ చేసింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం ప్రతినిధి, వరంగల్ జిల్లాకు చెందిన బాధితురాలు ఎం.పూజిత, శివసేన పార్టీ రాష్ట్ర కోశాధికారి గణేష్, బీజేపీ నాయకు డు నర్సింగ్, కొంత మంది బాధితులతో కలిసి ఆమె మాట్లాడారు. నిషేధానికి గురైన సహారా సంస్థ ఆర్థిక దోపిడీని అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. వడ్డీ ఆశ చూపి ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి తిరిగి చెల్లించడం లేదన్నారు. దక్షిణ భారత దేశంలో సంస్థకు ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ఎంత మంది డిపాజిటర్లు ఉన్నారో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, ఆస్తులు విక్రయించి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మొత్తం 2.80 కోట్లకు పైగా డిపాజిటర్లు ఉండగా, సంస్థ కారణంగా ఇప్పటి వరకు సుమా రు 7500 మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సెబీతో పాటు ఆర్థిక నియంత్రణ సంస్థలు ఎలాంటి డిపాజిట్లు స్వీకరించొద్దంటూ నిషేధం విధించిన ఇప్పటికీ సహారా పేరుతో అక్రమంగా ప్రజల నుంచి డిపాజిట్లు స్వీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయం చేయాలన్నారు. నాలుగేళ్లుగా న్యాయపోరాటం చేస్తుండగా దక్షిణ భారత జోన్ డైరెక్టర్ ఆర్. రామకోటేశ్వరరావును సైఫాబాద్ పోలీసులు అరెస్టు చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బాధితుల కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేయనున్నట్టు ఆమె తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో డిపాజిట్లు స్వీకరించకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా రాష్ట్రాల్లోని సంస్థకు చెందిన కార్యాలయాలను సీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పలువురు బాధితులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే దానం సమక్షంలో వినతి పత్రం ఇస్తున్న జిల్లా సాధన సమితి నాయకులు

సికింద్రాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలి

● రేవంత్‌రెడ్డికి జిల్లా సాధన సమితి వినతి

సికింద్రాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో సీఎంను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనికి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, ఎన్నికల అనంతరం పరిశీలించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారని పవన్‌కుమార్‌గౌడ్ మీడియాకు తెలిపారు. జిల్లా సాధన సమితి ప్రధానకార్యదర్శి సాదం బాల్‌రాజ్‌యాదవ్, సభ్యులు అశోక్, కృష్ణముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.



అయోధ్య రామ మందిరంలో ప్రసాదం తయారీకి వినియోగించే కడాయిలతో భక్తులు

అయోధ్య రామ మందిరానికి కడాయిలు

మారేడుపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో నిర్మించిన రామ మందిరం కోట్లాది మంది భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అయోధ్యలో నిర్మించిన రామమందిరం నిర్మాణం పూర్తయిన ప్రారంభోత్సవ సమయంలో పికెట్ శ్రీరామ కేటరింగ్ నిర్వాహకులు నాగభూషణం రెడ్డి, శ్రీరామచంద్రుల వారికి నైవేద్యంగా 1,265 కిలోల లడ్డూను అప్పట్లో సమర్పించారు. ఈ కార్యక్రమంలోనే రామజన్మభూమి ట్రస్ట్ సూచనల మేరకు అయోధ్య రామునికి ప్రసాదం చేయడానికి స్టాండర్డ్ స్టీల్‌తో 250 కిలోల ఏడు భారీ కడాయిలను వీరు తయారు చేయించారు. ఒక్కొక్క కడాయిలో 100 లీటర్ల పాలతో ప్రసాదాన్ని తయారు చేయడానికి వీలుంది. శుక్రవారం కడాయిలకు పూజలు నిర్వహించిన ఆరో తేదీన ట్రాన్స్‌పోర్టులో, 11వ తేదీ వరకు అయోధ్య రామ మందిరానికి చేరుకునే విధంగా ప్రణాళిక రూపొందించారు. అయోధ్య రామ మందిరానికి కడాయిలను అందించడానికి దాతలు ఎస్.నాగభూషణంరెడ్డి, భాగ్యనగర్ రైస్‌డిపో నిర్వాహకులు ప్రేమ్ కుమార్, అనంత కవిత దంపతులు, పలువురు సహకరించినట్లు తెలిపారు.

9న పంచాంగ శ్రవణం

మారేడుపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వెస్ట్ మారేడుపల్లి సర్వసుఖీ కాలనీలోని శ్రీ సీతారామ మందిరంలో శ్రీవసంత నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 9న శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని టి.దామోదర్‌శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఉదయం సీతారమస్వామి వార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం 6 గంటలకు పంచాగ శ్రవణం వినిపించనున్నారు. 10వ తేదీ నుంచి 14 వరకు ఉదయం 9:30గంటలకు సర్వదేవత శాంతి హోమం వంటి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపి9:45 నిమిషాలకు శ్రీసీతారామ కల్యాణం, మహాహారతి, ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదాన ప్రసాదం, సాయంత్రం సహస్ర దీప అలంకరణ, రథోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. మారేడుపల్లిలోని సీతారామ మందిరంలో జరిగే వేడుకలను చూడడానికి సికింద్రాబాద్ తదతర ప్రాంతాల నుంచి తండోపతండాలుగా భక్తులు తరలిరానున్నారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.52 వేల 5వందల విలువ చేసే మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. ఎన్నికల్లో భాగంగా పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ ప్రధాన రహదారిలో పోలీసులు వాహనాల ను తనిఖీ చేస్తుండగా ఇంద్రజిత్‌శ్యామ్, పోచయ్యలు వాహనంపై రూ.52 వేల 500 విలువ చేసే 21 కేసుల బీర్లు, 4 మద్యం బాటిల్స్‌ను పోలీసు లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ కె.విజయవర్ధన్ తెలిపారు.



సీఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదుచేసుకున్న ప్రయాణికులకు సెల్‌ఫోన్ అందజేస్తున్న రైల్వే డీఎస్‌పీ వాజీద్ ఎస్సై మాజీద్

రైళ్లలో చోరీకి గురైన ఫోన్ల అప్పగింత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో ప్రయాణికులు తమ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకుని సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న ఇద్దరు ప్రయాణికులకు ఖరీదైన సెల్‌ఫోన్లను గురువారం సికింద్రాబాద్ రైల్వే డీఎస్‌పీ వాజీద్, ఎస్సై మాజీద్ అప్పగించారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ప్రయాణికులు రైలులో తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మీ సేవ కేంద్రంలో సీఈఐఆర్ పోర్టల్‌లో ఐఎంఈఐ నెంబర్లు నమోదు చేయించుకుగా తమ సెల్‌ఫోన్లను సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులు బ్లాక్ చేశారు. అనంతరం పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పట్టించిన జీఆర్‌పీ పోలీసులు బాధిత ప్రయాణికులకు అప్పగించారు. ఈ రెండు సెల్‌ఫోన్లను తిరుపతి నుంచి జీఆర్‌పీ పోలీసులు రికవరీ చేశామని రైల్వే ఎస్సై తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరీ తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ ఎల్సీ గేటు వద్ద బుధవారం రాత్రి గుర్తుతెలియని(35) వ్యక్తి రైలు పట్టాలు దాటుతున్నాడు. ఈ సమయంలో సికింద్రాబాద్ వైపు వస్తున్న తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొంది. అతడికి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి ఆచూకీ తెలిస్తే వెంటనే 8712658581 నెంబరుకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కదు

పార్టీ ఫిరాయింపులపై ఊసరవెల్లిలా రేవంత్‌రెడ్డి : ఈటల



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

సికింద్రాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మల్కాజిగిరి లోక్‌సభ సెగ్మెంట్‌లో డిపాజిట్ కూడా దక్కదని మాజీమంత్రి, బీజేపీ మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్‌రెడ్డి ఊసరవెల్లిలా మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. తాడ్‌బండ్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ టీడీపీ నుంచి గెలిచి, బీఆర్ఎస్‌లో చేరినప్పుడు తీవ్రవిమర్శలు చేసిన రేవంత్‌రెడ్డి.. ప్రస్తుతం దానం నాగేందర్‌కు సికింద్రాబాద్ ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కడియం శ్రీహరి దళితుడు కాదని, పద్మశాలీ అంటూ గతంలో కామెంట్లు చేసిన రేవంత్‌రెడ్డి తాజాగా ఆయన కుమార్తె కడియం కావ్యకు ఎస్సీ నియోజకవర్గం నుంచి ఎంపీ టిక్కెట్ ఎలా కేటాయించారని ప్రశ్నించారు. సచ్చే వయస్సులో హస్తం గూటిని వీడి, బీఆర్ఎస్‌లో ఎలా చేరావంటూ పొన్నాల లక్ష్మయ్యను నిందించిన విషయాన్ని మరిచిపోయి, కేశవరావును కాంగ్రెస్‌లో ఎలా చేర్చుకున్నారు? అంటూ రేవంత్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం రేవంత్‌రెడ్డి జాగీరు కాదన్నారు. స్థానిక ఎంపీగా మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టని రేవంత్‌రెడ్డికి, ఆయన పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఈటల అన్నారు. మరోవైపు మల్కాజిగిరిలోని అన్నివర్గాల ప్రజలు బీజేపీని, తనను ఆదరిస్తున్నారని, మోదీని మూడోసారి ప్రధానిగా చూడాలని ఉవ్విళ్లూరుతున్నారని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌తోపాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ఆలూరి రమేష్, సాద కేశవరెడ్డి, సుస్మిత, పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా మోదీకి ఆదరణ

తిరుమలగిరి ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): భారతదేశానికి అపూర్వమైన గౌరవం లభిస్తుందని, దానికి కేవలం ప్రధానమంత్రి మోదీ నిర్ణయాల వల్లే సాధ్యమైందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం తిరుమలగిరిలోని కాలనీలో ఆయన వివిధ సంఘాలతో బస్తీ నాయకులతో కలిసి అభివృద్ధి ప్రగతి గురించి వివరించారు. ఆర్య వైశ్య సంఘం, జైన సమాజం, మార్వాడి సంఘము, ఇతరకుల సంఘాలు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ చేపడుతున్న సంస్కరణల వల్ల దేశపేరు ప్రతిష్ఠలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్ అగర్వాల్, దీపక్‌అగర్వాల్, దుర్గాప్రసాద్, ప్రమోద్ కెడియా, జి.రాజేష్ అగర్వాల్, ప్రవీణ్ సురానా, భానుక నర్మద, భానుక మల్లికార్జున్, పిట్ల నాగేష్, సుస్మితా అగర్వాల్, సమాజ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు హాజరయ్యారు.

సికింద్రాబాద్‌లో వాహనాల తనిఖీ



రైల్వే స్టేషన్ ఆవరణలో వాహనాల తనిఖీలు చేస్తున్న గోపాలపురం సీఐ శ్రీకాంత్‌రెడ్డి ఎస్సై సుబ్బారావు

అడ్డగుట్ట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నార్త్‌జోన్ గోపాలపురం పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో గోపాలపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై సుబ్బారావుతోపాటు కానిస్టేబుళ్లు దాదాపు ఆరు గంటల పాటు ఆకస్మిక తనిఖీలు చేశారు. రైల్వే స్టేషన్ పార్కింగ్ వద్ద రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికుల లగేజీలతో పాటు కార్లలో తనిఖీ చేశారు. నెంబరు లేని బైకులపై వచ్చే వారిని ఆపి, వాహనాల డాక్యుమెంట్లను పరిశీలించారు. అనుమానితులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

నిరంతరం తనిఖీలు చేస్తున్నాం : సీఐ శ్రీకాంత్ రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రధాన కూడళ్ల వద్ద 24 గంటల పాటు తనిఖీలు చేసేందుకు అప్రమత్తంగా ఉన్నాం. రైల్వే స్టేషన్ ఆవరణలో సాయంత్రం, రాత్రి రెజిమెంటల్‌బజారులో ఉన్న లాడ్జీలు డార్మెటరీలు, హోటళ్లలో తనిఖీలు చేస్తున్నాం. 50వేలకు మినహా అంతకంటే ఎక్కువ డబ్బులతో ప్రయాణం చేస్తే ఆధారాలు చూపించాల్సి ఉంటుందని, ఎన్నికల్లో డబ్బులు పంచేందుకు తీసుకెళ్తున్నవారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. ఎవరిని కూడా ఉపేక్షించేదిలేదని రాత్రి నుంచి తెల్లవారుఝామున వరకు తనిఖీలు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ద్వారా ప్రతిరోజూ రెండు లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ బస్టాపుల్లో సైతం తనిఖీలు చేస్తున్నాం.

ల్యాప్‌టాప్ దొంగ అరెస్ట్



నిందితుడుతో వికారాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : రైలులో చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో వికారాబాద్ జీఆర్‌పీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ అంబర్‌పేట్‌కు చెందిన గడ్డం ప్రియమనిశ్విని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈనెల 3న ముంబై-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో బీ1 కోచ్‌లో 71 నెంబర్ బెర్త్‌లో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో ఈ రైలు వికారాబాద్ రైల్వేస్టేషన్‌కు రాగానే కర్ణాటక బీదర్‌కు చెందిన మహ్మద్ ఇస్మాయిల్(19) ఆమె లాప్‌టాప్ కలిగి ఉన్న నలుపురంగు బ్యాగును దొంగలించాడు. ఆ సమయంలో బాధితురాలు వికారాబాద్ జీఆర్‌పీ పోలీసులకు సమాచారం ఇవ్వగానే అప్రమత్తమై, జీఆర్‌పి, ఆర్పీఎఫ్ పోలీసులు ప్రశాంత్‌తో పాటు పలువురు కానిస్టేబుళ్లు అదే రోజు రైల్వే స్టేషన్‌లో గాలించినా ఫలితం లేకపోయింది. ఈనెల 4న వికారాబాద్ ప్లాట్ ఫాం నంబర్2లో నలుపు రంగు బ్యాగుతో బీదర్‌కు వెళ్లేందుకు ఇస్మాయిల్ ప్లాట్‌ఫాంపైకి రాగానే, అప్పటికే మాటువేసిన పోలీసులు పట్టుకుని విచారించారు. నిందితుడిని అరెస్టుచేసి అతని నుంచి ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రైల్వే అదనపు డీజీపీ మహేష్ భగవత్, సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీం ఆధ్వర్యంలో వికారాబాద్ రైల్వేస్టేషన్‌లో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని వికారాబాద్ జీఆర్‌పీ పోలీసులు తెలిపారు.

పక్షవాతానికి వైద్యం పేరుతో మోసం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పక్షవాతానికి ఉచితంగా వైద్యం చేస్తామని నమ్మించి నగదు తీసుకుని మోసం చేశాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మధురానగర్‌లో నివాసముండే మహ్మద్ మెహబూబ్‌అలీ తవక్కుల్‌నగర్ ఆగ్రాస్వీట్స్ షాపు వద్ద టీసాపులో పనిచేస్తుంటాడు. గతనెల 16వ తేదీ ఉదయం జావీద్, శ్రీనాథ్ అనే ఇద్దరు వ్యక్తులు తన షాపు వద్దకు వచ్చి పక్షవాతానికి ఉచితంగా వైద్యం చేస్తామని, నీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే చెప్పమని అన్నారు. తన తల్లి రెండు సంవత్సరాలుగా పక్షవాతంతో ఇబ్బంది పడుతోందని అలీ చెప్పాడు. దీంతో మధురానగర్‌లోని అతడి ఇంటికి వచ్చి తల్లిని చూసి తప్పకుండా తగ్గిపోతుంది. రెండు నెలలు మందులు వాడితే పూర్తిగా కోలుకుంటుందని కొన్ని మందులు, ఆయిల్ ఇచ్చి మందుల కోసం రూ.22 వేలు అడిగి తీసుకున్నారు. చింతల్‌లో షాపు ఉందని, ఆషాపులో మరికొన్ని మందులు తీసుకుని ఈ మందులతో కలిపి వాడాలని చింతల్‌లోని ఓషాపు వ్యక్తికి మరో రూ.21వేలు ఇప్పించి మందులు ఇచ్చారు. అవి వాడినా ఫలితం లేకపోవడంతో అలీ జావిద్‌కు ఫోన్ చేసి అడగగా వేరే మందులు కొని వాడాలని చెప్పాడు. వీరు మోసం చేస్తున్నారని అలీ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లోన్ ఇప్పిస్తానని..

ఖైరతాబాద్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): బ్యాంకు నుంచి లోన్ ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన విషయమై ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... ఖైరతాబాద్ నివాసి అశోక్ రోహిత్ కుమార్ ప్రైవేట్ ఉద్యోగి. ఇతడికి ఫోన్ ద్వారా బ్యాంకు రుణాలిప్పిస్తామంటూ మెసేజ్‌లు పెడుతూ చందన్‌కుమార్ అనే వ్యక్తి మార్చి 26న ఫోన్ చేశాడు. అశోక్‌కు ప్రస్తుతం ఉన్న బ్యాంకు రుణం రూ. 1,75,000 చెల్లిస్తే వెంటనే మరో కొత్త లోన్ ఇప్పిస్తామని నమ్మబలకడంతో అంత డబ్బు తన వద్ద లేదని, చెప్పగా రూ.70 వేలకు ఒప్పందం కుదరడంతో ఆ డబ్బును తన ఫోన్ పే చేయమనడంతో అశోక్ చేసేశాడు. కట్టిన డబ్బుకు రశీదు ఇవ్వమనడంతో స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన అశోక్ పోలీసులను సంప్రదించాడు. వారి సూచన మేరకు వెంటనే 1930కి ఫోన్ చేసి సైబర్ క్రైం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఫోన్‌పే ద్వారా వెళ్లిన డబ్బులో డ్రా చేయగా మిగిలిన రూ. 50వేలను ఫ్రీజ్ చేశారు. మోసం చేసిన వ్యక్తి ఫోన్ నెంబరు ద్వారా నిందితుడి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అగ్గిపెట్టె ఉందా అని అడిగి సెల్‌ఫోన్ స్నాచింగ్

పంజాగుట్ట, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): క్యాబ్‌లో కూర్చున్న డ్రైవర్ వద్దకు ఓ ఆగంతకుడు వచ్చి, అగ్గిపెట్టె ఉందా అని అడిగి క్యాబ్ డ్రైవర్ చేతిలో నుంచి సెల్ ఫోన్ లాక్కెళ్లాడు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున అమీర్‌పేటలో జరిగింది. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లాపూర్ గోకుల్ నగర్‌కు చెందిన ఎస్.సాయికుమార్ అమీర్‌పేటలోని కేవీఎంమాల్ వద్ద తెల్లవారుజామున క్యాబ్‌లో కూర్చున్నాడు. అదేసమయంలో ఓ ఆగంతకుడు వచ్చి అగ్గిపెట్టె ఉందా అనిని అడిగాడు. అతను సమాధానం చెప్పే లోపు సాయికుమార్ చేతిలో నుంచి ఫోన్ లాక్కుని పారిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తున్నారు.

కిమ్స్‌లో అరుదైన చికిత్స

16 ఏళ్ల యువతికి మూడు వాల్వ్‌ల మార్పు



యువతితో డాక్టర్ నిసర్గ

రాయదుర్గం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స చేశారు వైద్యులు. మియాపూర్‌కు చెందిన మీనా(16) అనారోగ్యంతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు కిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ఆమెకు పరీక్షలు నిర్వహించి గుండెలోని మూడు ప్రధాన వాల్వ్‌లు మిట్రల్, ట్రైకస్పిడ్, అయోర్టిక్ వాల్వ్‌లలో లీకేజీ ఉందని గుర్తించారు. డాక్టర్ నిసర్గ బృందం 9 గంటలపాటు శ్రమించి మూడు వాల్వ్‌లను మార్చారు. శస్త్రచికిత్స చేసిన రెండో రోజు నుంచే ఆమె నడవడం మొదలు పెట్టింది.

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

బంజారాహిల్స్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 3న ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కత్త నైట్ రైడర్స్ జట్ల మధ్య ఐపీఎస్ మ్యాచ్ జరిగింది. ఈమ్యాచ్‌కు సంబంధించి బెట్టింగ్ జరుగుతుందన్న సమాచారం మేరకు ఫిలింనగర్ పోలీసులు షేక్‌పేట వినాయకనగర్‌కు చెందిన రావుల్‌కోల జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. క్రికె ట్ లైన్ గురు యాప్‌లో క్రికెట్ చూస్తూ ఆఫ్‌లైన్‌లో బెట్టింగ్ స్వీకరిస్తున్నట్లు తేలిం ది. జగదీష్‌పై ఫిలింనగర్ పోలీసులు గేమింగ్‌యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

ఈఎస్ఐసీ ఆస్పత్రి వద్ద నిత్యాన్నదానం



అన్నదానం చేస్తున్న ఏఎస్‌జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

సనత్‌నగర్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆస్పత్రికి రోగులు వారితో పాటు సంరక్షకులు కూడా పెద్ద సంఖ్యలో వస్తుంటారు. వీరు ఆకలి తీర్చుకోవడానికి ఆస్పత్రి దగ్గరలో ఎలాంటి హోటళ్లు కానీ టిఫిన్ సెంటర్లు లేవు. వారి ఆకలి కష్టాలను చూసి చలించిన ఏ.ఎస్.జీ.ఎం.కే చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మహమ్మద్ ముజీబ్ ఖాన్ 8 నెలల నుంచి నిత్యం సాయంత్రం 7 గంటలకు ఈ.ఎస్.ఐ హాస్పిటల్‌లోని గౌసియా మసీద్ వద్ద సుమారు 500 మంది వృద్ధులు, వికలాంగులు, ఈ.ఎస్.ఐ ఆస్పత్రిలోని రోగుల సంరక్షకులకు, అనాథలకు అన్నదానం చేస్తున్నారు. పేద వాడికి కడుపు నిండా అన్నం పెట్టడమే ఏఎస్‌జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కాలిం మూసేబ్ తెలిపారు. ఈఎస్ఐ ఆస్పత్రిలోని రోగి సంరక్షకులు కానీ చుట్టుపక్కల నిరుపేదలు ఈ అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ ఛైర్మన్ మహమ్మద్ ముజీబ్ ఖాన్ తెలియజేశారు.



బోయినపల్లి బాపూజీనగర్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తినుబండారాలను అందిస్తున్న తావిష్ జైన్‌తో జంపన ప్రతాప్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉండడం అభినందనీయం

బోయినపల్లి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉండడం అభినందనీయమని, యువత వృథా ఖర్చులుమాని ప్రభుత్వ విద్యార్థులకు సహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ పేర్కొన్నారు. బోయినపల్లి జైన్ సమాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు గురువారం సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బోయిన్‌పల్లి జైన్‌సమాజ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు తావిష్ జైన్ పుట్టినరోజు సందర్భంగా బోయినపల్లి బాపూజీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తినుబండారాలతోపాటు కేక్‌ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ మేడా ఆశీర్వాదం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రేమలత, పద్మావతిలతో పాటు స్థానికులు రాగీరు ప్రభుకుమార్‌గౌడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

8వ వార్డులో పర్యటించిన నివేదిత

తిరుమలగిరి ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 8వ వార్డ్ పరిధిలోని బొల్లారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత గురువారం పర్యటించారు. కళాసిగుడ ప్రజలతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. మహిళలతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా నివేదితను మహిళలు ఘనంగా సన్మానించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న, లాస్య నందితను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్‌ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్, రవీందర్, ధీరజ్, సోని, ఉపేందర్, భాగ్యలక్ష్మి, రఘుమోహన్, మురళీయాదవ్, ఉషారాణి, సరళ, వాణి, రవి, నర్సింహ, భాస్కర్ ముదిరాజ్, గజ్జెల గోపాల్ పాల్గొన్నారు.



మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠలో పాల్గొన్న నివేదిత

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ

తిరుమలగిరి ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 8వ వార్డ్ బొల్లారం పరిధిలోని కళాసిగూడలో మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజాకార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు నివేదిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో ఆమె భక్తులకు భోజనాలను వడ్డించారు. ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్‌ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి బీఆర్ఎస్ వార్డ్ అధ్యక్షులు రవికుమార్‌తో పాటు రవీందర్, ధీరజ్, సోని, ఉపేందర్, భాగ్యలక్ష్మి, రఘుమోహన్, మురళీ యాదవ్, ఉషారాణి, సరళ, వాణి, రవి, నర్సింహ, భాస్కర్ ముదిరాజ్, గజ్జెల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నా కుటుంబానికి ప్రాణహాని ఉంది

● పోలీసులకు విశ్రాంత ఐఏఎస్ ఫిర్యాదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని విశ్రాంత ఐఏఎస్ ఒకరు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీలో విశ్రాంత ఐఏఎస్ నవాబ్ సజ్జద్‌అలీఖాన్ నివసిస్తున్నారు. ఆయన దివంగత నవాబ్ గాజీజంగ్ బహదూర్ కుమార్తె జహన్ పర్వరున్నీసా ఆస్తులకు లీగల్ హైర్‌గా ఉన్నారు. ఎర్రమంజిల్‌లో వారికి ఉన్న 3000 చదరపు గజాల స్థలాన్ని గచ్చిబౌలిలోని ఎస్వీఎస్ హైట్స్‌లో నివసించే ఖాజింఅలీ హిమ్మతితో విక్రయ ఒప్పందం చేసుకొన్నాడు. మార్చి 2022లో ఈ స్థలాన్ని రూ.6.6కోట్లకు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకొని, అందులో రూ.2.23కోట్లు చెల్లించాడు. మిగిలిన డబ్బు చెల్లించలేకపోవడంతో అగ్రిమెంట్ రద్దవ్వడమేకాకుండా, స్థలం రిజిస్ట్రేషన్ కాలేదు. తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలంటూ ఖాజింఅలీ హిమ్మతి పాతబస్తీలోని దూల్‌పేట ప్రాంతానికి చెందిన దాదాపు ఆరు నుంచి పది మంది మహిళలను ఇంట్లోకి తీసుకొచ్చి నానా హంగామా సృష్టించాడు. తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని, లేదంటే అంతు చూస్తామంటూ బెదిరింపులకు దిగారు. గతనెల 30న మరోసారి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన అతను నవాజ్ సజ్జద్ అలీఖాన్‌పై దాడిచేసేందుకు ప్రయత్నించగా అతడి భార్య రజియా అడ్డుపడింది. హిమ్మతి ఆమెను నెట్టడంతో కింద పడిపోయింది. ఈ సంఘటనపై నవాబ్ సజ్జద్‌అలీ తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయగా, జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫోర్జరీ సంతకాలతో ఖాతాలో డబ్బు లూటీ

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ సంతకాలతో జాయింట్ అకౌంట్‌లో ఉన్న డబ్బును పార్ట్‌నర్ కాజేశాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మధురానగర్‌లో నివసించే సిద్ధిరామ్‌రాచేశ్వర్ వ్యాపారం చేస్తుంటాడు. 2018 సంవత్సరంలో శంకాబత్తుల నాగ కిశోర్‌కుమార్ అనే మరో వ్యక్తితో కలిసి మధురానగర్‌లో చంద్రస్టూడియో ఏర్పాటు చేసి రిజిస్టర్ చేయడంతో పాటు జాయింట్ అకౌంట్ తెరిచారు. 2021 ఫిబ్రవరి నుంచి వీరి సంస్థ పేరుతో ఓ టీవీలో ఓ సీరియల్ టెలికాస్ట్ జరిగింది. 2022లో సన్‌నెట్ వర్క్ వారు తమ సీరియల్‌ను నిలిపివేశారు. అయితే సిద్ధిరామ్ రాచేశ్వర్‌కు బ్లడ్ కేన్సర్ కారణంగా ఆయన బెడ్ రెస్ట్‌లో ఉన్నాడు. ఆ సమయంలో అతడి పార్ట్‌నర్ నాగకిశోర్‌కుమార్ అన్ని వ్యవహారాలు చూసుకునేవాడు. నష్టాలు రావడంతో కిశోర్‌కుమార్ కొంత నగదు వాడుకుని ఇంకా రావాల్సిన రూ.8.5లక్షలు, టీడీఎస్ కింద వచ్చే రూ.10.5లక్షలు 'నీవే తీసుకో' అని చెప్పాడు. అయితే 14-12-2022లో సదరు టీవీ వారు రూ.85 లక్షలు డిపాజిట్ చేశారు. నాగ కిశోర్‌కుమార్ ఫోర్జరీ సంతకం చేసి పులి అవినాష్ అనే వ్యక్తికి రూ.5.3 లక్షలకు చెక్కు ఇచ్చాడు. మళ్లీ ఫోర్జరీ సంతకంతో అబోతుల వంశీకృష్ణకు రూ.3 లక్షల చెక్కు ఇచ్చాడు. విషయం తెలిసిన రాచేశ్వర్ ప్రశ్నించగా తాను అన్నీ సెటిల్ చేస్తానని చెప్పాడు. రాచేశ్వర్ ఆరోగ్యం బాగాలేక మళ్లీ ఆస్పత్రిలో చేరాడు. తరువాత టీడీఎస్ డబ్బు రూ.10.5లక్షలు రాగానే మళ్లీ ఫోర్జరీ సంతకంతో ఎండీ ఇర్ఫాన్‌కు చెక్కు ఇచ్చి.. డబ్బు అంతా వివిధ అకౌంట్‌లకు మళ్లించాడు. దీంతో రాచేశ్వర్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సిగరెట్‌కు డబ్బులు ఇవ్వలేదని వృద్ధుడిపై దాడి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సిగరెట్‌కు డబ్బులు ఇవ్వలేదని ఓ యువకుడు వృద్ధుడిపై దాడి చేశాడు. యూసుఫ్‌గూడ లక్ష్మీనర్సింహ నగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి డి.బాల్‌రాజ్ ఈనెల 3వ తేదీ 11.30గంటల సమయంలో ఈఎన్‌టీ ఆస్పత్రికి వెళ్లి చెకప్ చేయించుకుని తిరిగి వస్తున్నాడు. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో యూసుఫ్‌గూడ బస్టాప్‌లో దిగాడు. దాహంగా ఉండడంతో అక్కడ కొద్దిసేపు సేద తీరేందుకు కూర్చున్నాడు. ఆ సమయంలో ఓ యువకుడు అక్కడికి వచ్చి సిగరెట్ అడుగగా తనవద్ద లేదని చెప్పాడు. తర్వాత ఆ యువకుడు డబ్బులు అడిగాడు. డబ్బు కూడా లేదని చెప్పడంతో వృద్ధుడి జేబులో డబ్బులు తీసుకనే ప్రయత్నం చేశాడు. ఆపే ప్రయత్నం చేసిన వృద్ధుడి ముఖంపై పిడిగుద్దులు గుద్దాడు. దీంతో రక్తస్రావం అయిన వృద్ధుడు పడిపోయాడు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఒంటరిగా ఉన్న వ్యక్తిపై..

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా ఉన్న వ్యక్తిపై దాడి చేసి అతడి వద్ద ఉన్న ఏటీఎం కార్డు తీసుకుపోయాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఎల్లారెడ్డిగూడ జయప్రకాస్‌నగర్‌కు చెందిన కసుకుర్తి సాగర్‌బాబు వ్యాపారి. ఈ నెల 3వ తేదీ అర్ధరాత్రి పనిపూర్తి చేసుకుని ఇంటికి వస్తూ మూత్రం పోసేందుకు యూసుఫ్‌గూడ జానకమ్మతోట వద్ద ఆగాడు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి వచ్చి డబ్బులు అడిగాడు. అతడి గొంతు పట్టుకుని జేబులు వెతికాడు. జేబులో ఏటీఎం కార్డు ఉండడంతో తీసుకుని పాస్‌వర్డ్ చెప్పమని బెదిరించాడు. పాస్‌వర్డ్ చెప్పి తప్పించుకున్న సాగర్‌బాబు పోలీసులకు ఫోన్ చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.